www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 16, నవంబర్ 2024 పేజీలు: 04



# అన్ని దానాల్లో కెల్లా అన్నదానాన్ని మించిన దానం లేదు



## భక్తికి, ముక్తికి, మానసిక ప్రశాంతతకు అయ్యప్ప మాలధారణ ఎంతో శ్రేష్టమైనది..

## పాపరిహారాలను నివృత్తి చేసేందుకే హరిహరాదుల నామస్మరణ కార్తీక పౌర్ణమి విశిష్టత: యశస్వినిరెడ్డి





తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 15:

పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని హరిహరాదులకు ప్రీతికరమై న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని మహబూబాబాద్ రో డ్డులో గల శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో శ్రీ వీర వెంకట రమా సత్యనారా యణ స్వామి వ్రతములు హెూమాలు, పూజలు, ఆలయ అర్చకులు రంజిత్ పొట్టి స్వామివారి వేదమంత్రోచ్చారణల మిగతా 2లో..

# భగవాన్ బిర్సాముండా పోరాటం ఆదివాసీ జీవితాల్లో వెలుగులు నింపిన పోరాటం

- తొర్రూర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 15:

ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి భగవాన్ శ్రీ బిర్సముండా 150వ జయంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఆదివాసి జీవితాలలో వెలుగులు నింపడానికి తన జీవితాన్నే పణంగా పెట్టి బ్రిటిష్ ప్రభుత్వంతో కొట్లాడిన ఘన చరిత్ర భగవాన్ బిర్స ముండాకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,నాగ మల్లయ్య కే.బిక్షపతి, జి.కిషన్ నాయక్ ఓచైతన్య, ఉపాధ్యాయులు, యంఆర్సి సిబ్బంది వి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.







# అన్ని దానాలలో కెల్లా అన్నదానాన్ని మించిన దానం లేదు

(మొదటిపేజీ తరువాయి..)

మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజక వర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం పట్ట ణ కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బొమ్మన బోయిన రా జేందర్ యాదవ్ అయ్యప్ప స్వామి దేవా లయానికి ఇచ్చిన 674 గజాల భూమి దస్తావేజు కాగితాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ ట్రస్టు నిర్వాహకులు దారం ప్రసాద్ అందించారు. అనంతరం అయ్యప్ప స్వామి మాలదారులకు అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్టు వారు దాత ప్రముఖ వ్యాపారి చీదర వీరన్న సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వామి మాల ధరించిన మాలదారులకు సామూహిక వ్రతాల్లో పాల్గొన్న దంపతులకు భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 365 రోజులు చేసిన పాపాలను దోషాలను నివృత్తి చేసుకునేందుకు ఈ కార్తీక పౌర్ణమి ఎంతో ప్రాముఖ్యత గల రోజు ఈ రోజు అని హరిహరాదుల నామస్మరణ సర్వ పాపాలను హరించే అత్యంత పవిత్రమైన స్మరణ అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈ కార్తీకమాసం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో మొట్ట మొదటగా పదునేట్టాంబాడి తో కూడిన ఆలయమని భక్తుల దాతల సహకారం తో నిర్మాణం చేశామని, అంతేకాకుండా ప్రత్యేకంగా ఆదిదేవత, ప్రత్యర్థి దేవతా సమేత నవగ్రహా ఆలయం ను తెలంగాణా లో రెండవది నిర్మించామని,తెలిపారు. సామూహిక సత్యనారాయణ వ్రతం ని వోలేటి గీతచారి నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు బిజ్జాల వెంకటరమణ తో పాటు శుక్రవారం అన్నదాత చీదర వీరన్న మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, అయ్యప్ప భక్తులు వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు,ఆలయ అర్చకులు, రంజిత్ పొట్టి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# సంక్రాంతి నుండి సన్నబియ్యం

- సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు కూడా సన్న బియ్యం
- సన్నవరి సాగు గతంలో 25 లక్షల ఎకరాల్లో ఉండగా, ప్రస్తుతం 40 లక్షల ఎకరాలకు పెరిగింది
- అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,
(నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 15:

వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

# సమాజం అంతా సుఖశాంతులతో ఉండాలి

- కార్తీకమాసం వస్తే శివయ్య భక్తులు హైదరాబాద్ వైపు చూసేలా ఒక అద్భుతమైన కార్యక్రమం
- కోటి దీపోత్సవంతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని నమ్ముతున్నా
- ఈ కార్యక్రమం స్ఫూర్తితో తెలంగాణలో అన్ని దేవాలయాల్లో దీపోవత్సవాలు నిర్వహిస్తున్నాం
- ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో తెలంగాణకు మేలు జరగాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి,
(నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 15:

"ఒక్క దీపాన్ని వెలిగించినా, ఒక్క దీపాన్ని సంరక్షించినా అది మనకు ముక్తిని కలిగిస్తుంది. సమాజానికి మేలు జరుగుతుందని వేదపండితులు బోధిస్తున్నారు. అలాంటిది కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్తీక పూర్ణిమ శుభవేళ రేవంత్ రెడ్డి సతీసమేతంగా ఎన్ టీవీ, భక్తి టీవీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ స్ఫూర్తిగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపోత్సవం జరుగుతుందని సీఎం చెప్పారు. కోటి దీపోత్సవం నిర్వహించి దాని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యాజమాన్యాన్ని అభినందించారు. ఆనాటి త్రిలింగ క్షేత్రమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం. ఇది శైవ క్షేత్రం. వేయి స్తంభాల గుడి, రాజన్న దేవాలయం, అలంపూర్ క్షేత్రం, మల్లికార్జున దేవాలయం ఈ త్రిలింగ దేశంలో నలువైపులా శివ భక్తులు ఉన్నారని, వారితో ప్రపంచమంతా వీక్షించేలా దీపోత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారిని ఆహ్వానించి భక్తకోటిని అందర్నీ వారిచేత ఆశీర్వదింపజేసినందుకు తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు సీఎం మహాకాళేశ్వరునికి కోటి పుష్పార్చనలో పాల్గొని అగ్నిలింగ క్షేత్రం తిరువణ్ణామలై శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని వీక్షించారు. వేదికపై స్వర్ణలింగానికి రజిత బిల్వార్చన, అష్టోత్తరశత స్వర్ణపుష్పార్చన నిర్వహణ అనంతరం అవధూత దత్తపీఠం (మైసూరు) పూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీర్వచనాలను తీసుకున్నారు. తర్వాత జ్వాలతోరణ మహోత్సవంలో పాల్గొనడంతో పాటు గణపతి సచ్చిదానంద స్వామి వారితో కలిసి వేదికపై కార్తీక దీపారాధన చేశారు.





# వ్యాపారస్తులకు రైతులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ : 15**





వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని పాత బస్టాండ్ సమీపంలో మోమిన్ పేట  పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము  మాట్లాడుతూ, వ్యాపారస్తులకు రైతులకు సైబర్ నేరాల వల్ల మోసపోవద్దని నేటి ప్రస్తుతం కాలంలో . సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మీరు గాని మీ బంధువులు వ్యాపారస్తులు గాని సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా  వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు.  మరియు అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని  మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయవద్దు అని సూచించినారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వ్యాపారస్తుల వద్దకు వచ్చి  మా బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని మా వద్ద ఆన్లైన్లో డబ్బులు ఉన్నాయని మాకు నగదు ఇవ్వుమని మోసపూరిత మాటలు చెప్పి, ఫోన్ పే ద్వారా  డబ్బులు వేసినట్లుగా చూయించి  నగదు డబ్బు తీసుకొని పోతారు. మీ ఫోన్లలో డబ్బులు జమ కావు. అందువల్ల ఇలాంటి మోసాలు నమ్మి మీరు మోసపోవద్దు అని సూచించినారు. అపరిచిత వ్యక్తులు వచ్చి మాకు సంబంధించిన వారి యొక్క ఫోన్ స్విచ్ ఆఫ్ అయినదని ఫోన్ మాట్లాడుకుంటానని చెప్పి అది నమ్మి ఒకవేళ మీరు ఫోన్ ఇస్తే ఆ ఫోన్ ను మాట్లాడినట్లుగా నటించి ఫోను లాక్కెళ్ళి పోతారు. అందువల్ల ఎవరైనా అపరిచిత వ్యక్తులు వచ్చి సెల్ ఫోన్  ఇవ్వుమంటే ఇవ్వవద్దు అని సూచించినారు. ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు  వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్  శంకర్ నాయక్, కానిస్టేబుల్స్ శ్రీశైలం, మల్లేశం పాల్గొన్నారు.

# సకల శుభాలకు పరమ శ్రేష్టమైనది కార్తీక పౌర్ణమి పర్వదినం

**డివిజన్ కేంద్రంలో**
**హరిహరాదుల నామ స్మరణతో**
**మారుమోగిన ఆలయాలు**

**సామూహిక వ్రతాలు ఉసిరి చెట్టు**
**కింద పూజలతో,అన్నదాన**
**కార్యక్రమాలతో పలు దేవాలయాల్లో**
**పోటెత్తిన భక్తజన సందోహం**

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 15**





కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకను పురస్కరించుకొని హరి హరాదులకు అత్యంత ప్రీతికరమైన విశేషమైన రోజు కావడంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వికాస తరంగిణి శాఖ నిర్వహణలో ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యుల  వేదోచ్చారనల మధ్య 101 మంది దంపతులచే శ్రీ వీర వెంకట రమా సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు వేదొక్తంగా సత్యనారాయణ స్వామి ఐదు కథలతో పాటు స్వామివారి విశిష్టతను  కార్తీక పౌర్ణమి ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా ఈ మాసము అత్యంత శుభప్రదమైన మాసము కార్తీకమాసమని హరిహరాదులకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి రోజు పూజలు చేయడం  సామూహిక వ్రతాలు చేయడం సకల శుభాలకుపరమ శ్రేష్టమైన రోజు సంవత్సరంలో 365 రోజులు తెలిసి తెలియక చేసిన పాప పరిహారాలను నివృత్తి చేసుకునే రోజు దోషాలను తొలగించుకునే రోజు ఈ కార్తీక పౌర్ణమి రోజు అని అన్నారు. భక్తిశ్రద్ధలతో పారవశ్యం తో ఏడుకొండలవాడా వెంకటరమణ  అంటూ గోవింద నామస్మరణతో  స్వామి వారిని కొలిచారు.ఆలయ ప్రాంగణమంతా పోటెత్తిన భక్తజన సందోహంతో కిటకిటలాడింది తదుపరి ఈ కార్యక్రమంలో భక్తులు సామూహిక వ్రతాల్లో పాల్గొన్న దంపతులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు.ఈ దైవ కార్యములో ఆలయ

వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి,డాక్టర్ కొత్త లక్ష్మి యాదగిరి రెడ్డి డాక్టర్ పాలడుగుల అనురాధ కిరణ్ కుమార్ నాళ్ళ అనసూయ కృష్ణమూర్తి ప్రసూనా ఉపేందర్ మల్యాల విజయలక్ష్మి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ భాస్కర రావు,కోనె రేణుక మంజుల శ్రీనివాస్ రెడ్డి శైలజ,వికాస తరంగిణి సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు అయ్యారు.

**మురళి కృష్ణ మందిరంలో..**

స్థానిక మురళీకృష్ణ మందిరంలో హరిహరాదులకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి మాసం సందర్భంగా



కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకను మాతృ మండలి అధ్యక్షురాలు మా శెట్టి జమున రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉసిరి చెట్టు నీడలో కార్యసిద్ధి హెూమం గౌరీ పూజ, మార్వాడి మాతృమూర్తులచే తులసి కళ్యాణం వంటి కార్యక్రమాలను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 300 మంది భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులపై ఆ భగవంతుని అనుగ్రహం పూజ్య గురుదేవుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ%స్త్ర% కార్యక్రమంలో శ్రీ మురళీకృష్ణ మందిరం సుందర సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రాయపర్తి శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తుల సందడి







## దీపాల కాంతులతో ఊరూరా వెలిగిపోతున్న ఆలయాలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

హిందూ సంప్రదాయం ప్రకారం సనాతన ధర్మం లో కార్తీక పౌర్ణమి అనేది ఎంతో విశిష్టమైన రోజు మండలంలోని శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి రోజు దీపారాధన చేస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్మకంతో స్వామివారికి మొక్కుతూ మహిళలందరూ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తుల భజన పాటలతో స్వామివారిని ఎంతో మురిపింప చేశారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఈశ్వర పరమేశ్వర అంటూ వారి స్వగృహాలకు వెళ్లిపోయారు.



# రైతులు పండించిన పంటనీ దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## శ్రీరామ ఐకేసి సెంటర్ ప్రారంభం

పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 15

మండలం లోని ఉప్పరగూడెం గ్రామంలో రైతులు పండించిన పంటనీ దళారుల చేతిలో మోసపోకుండా శుక్రవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధరనీ పొందాలని సూచించారు అలాగే సెంటర్ ఇన్చార్జి పెంతల మమత రైతులకు సహకరించి సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులను ఎటువంటి విషయంలో ఇబ్బంది చేయకుండా మీకు కావలిసిన డాకుమెంట్స్ తీసుకోని రైతులు అమ్మిన ధాన్యం డబ్బులు త్వరగా వారికీ ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని సెంటర్ ఇంచార్జి కోరడం జరిగింది, అలాగే రైతులు కూడా సెంటర్ ఇంచార్జి గారికి సంహకరించగలని కోరారు. ఇటీవల కాంగ్రేస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం. సన్న వరి ధాన్యానికి 500/రూపాయల. బోనస్ కూడా రైతుల ఖాతాలో జమ కానున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పెంతల మమత రమ మేనక శ్రావణి రాజేశ్వరి కవిత వెంకన్న శోభన్ శ్యామ్ అశోక్ సైదులు లక్ష్మయ్య రామచంద్రు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## కామ్రేడ్ బి విజయ సారథి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 15

భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూరు మండల సమితి సమావేశం శుక్రవారం కామ్రేడ్ బూరుగు యాదగిరిఅధ్యక్షతన సమావేశం స్థానిక లైన్స్ భవన్లో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయసారథి సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ మైబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ ఓమా బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ విజయ సారథి మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వచ్చే డిసెంబర్ 26 తారీకు వరకు 99 సంవత్సరాలు నిండి 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఏకైక జాతీయ పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. ఈ పార్టీ శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్న సందర్భంలో, ఈ జిల్లాలో కూడా పార్టీ విజయాలు ప్రజలకు తెలియజేస్తూ, అదేవిధంగా పార్టీ కోసం జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరిస్తూ, వారి వారి స్తూపాల వద్ద నివాళులు అర్పించడం,అలాగే పార్టీ చరిత్రను నేటి



యువతరానికి తెలియజేయడం కోసం, ఒక చిన్న బుక్ లెటర్ ను ప్రచురించి, ఈనాటి యువతరానికి అందించాలని కోరారు.అలాగే పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిధి వసూలు చేయాలని, 2025 సంవత్సరం సభ్యత్వాన్ని కూడా డిసెంబర్ 26 వరకు పూర్తి చేయాలని ,శతజయంతి ఉత్సవాల సందర్భంగా 25% సభ్యత్వాన్ని పెంపు చేయాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చే చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రతి పంటకు యి చ్చే రైతుబంధును వెంటనే విడుదల చేయాలని ,రెండు లక్షల రూపాయలకు వరకు ఉన్న అప్పులను వెంటనే మాఫీ చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఏ వాగ్దానాలు ఇవ్వటం జరిగిందో ఆ వాగ్దానాలను సంపూర్ణంగా అమలు పరచాలని, అదేవిధంగా నూతన పరిశ్రమల స్థాపన చేస్తున్నప్పుడు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి ,ఎటువంటి విభేదాలు రాకుండా, రాష్ట్ర అభివృద్ధి చేయడంలో ప్రతిపక్ష పార్టీల ఉద్దేశాలను కూడా తెలుసుకోవడం కోసం, రాష్ట్రవ్యాప్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన కార్యక్రమంలో పేదలకు నష్టం కలగకుండా,వారి కుటుంబాలకు మంచి వసతులు గల ఇళ్లను నిర్మించి, అవసరమైతే నష్టపరహారాన్ని కూడా ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కామ్రేడ్ బంధు మహేందర్, సహాయ కార్యదర్శి పేరు బోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు, అదేవిధంగా వివిధ గ్రామాల పార్టీ గ్రామ కార్యదర్శులు, మండల సమితి సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు...

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాలుకు భూమి పూజ

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 15



నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ శుక్రవారం భూమి పూజ చేశారు ఈ భూమి పూజ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ అధ్యక్షులు గడల మల్లయ్య మరియు మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు లింగాల శంకర్ కుమ్మరి కుంట్ల కృష్ణమూర్తి కుమ్మరి కుంట్ల అశోక్ వీరితోపాటు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.